# శ్రీపతి చార్వాకుడు

అభూత కల్పన! ఈ ప్రపంచంలో జరుగుతున్న మంచి చెడులు అన్నింటికీ మనుషులే కారణం. కనిపించని దేవతలు ఎవరయినా ఉన్నారనుకోవటం భ్రమ. ప్రజలను వెర్రివాళ్ళను చేస్తున్న ఈ పిచ్చి మాటలు నమ్మకండి.''

ఒక ఆలయ గోపురం మీదికి ఎక్కి అందరికీ వినిపించేలా చెబుతున్నాడు చార్వాకుడు. ప్రజలు తండోపతండాలుగా వచ్చి వింటున్నారు.

సరిగ్గా ఆ సమయానికి శ్రీపతి పండితుడు మల్లికార్జున స్వామి ఆలయంలో సాయంకాలపూజలు నిర్వహించేందుకు పోతున్నారు. గబగబ శిఖరం మీది నించి దిగివచ్చాడు చార్వాకుడు.

విజయవాటికలోనే కాక మొత్తం భారతదేశం లోనే సుప్రసిద్ధుడయిన పండితుడు శ్రీపతి!

పండితత్రయంలో ఒకడుగా అతని పేరు విననివారు విద్యావేత్తలలో ఎవరూ వుండరు.

అతడు పండితుడే కాదు. మహా శివభక్తుడు. విజయవాటికలో స్వామిని అర్చించుకుంటూ చాంద్రాయణ వ్రతం చేస్తున్నారాయన.

వారి వ్రతదీక్ష పూర్తి కావాలని అనంత భూపాలుడు నిరతాన్నదానం చేయిస్తున్నాడు. విజయవాటికలో ప్రజలకు ఆయన ఎడల భక్తి!

''ఆగాగు బ్రాహ్మణోత్తమా! ఆగాగు. ఈ

> అంగవస్త్రంలో అగ్నిపుష్పాలు
> మూటకట్టిన ఆస్తికత్వం!
> అరచేత అగ్ని స్పర్శకి పుళ్ళు
> పడిన నాస్తికత్వం!
> ఇదొక తాత్త్విక కథ

సంధ్యా సమయంలో నువ్వు ఎక్కడకు పోతున్నావయ్యా!'' అంటూ దారి అడ్డగించాడు చార్వాకుడు. శ్రీపతి పండితుడు నిలిచిపోయాడు.

''ఆలయంలో మల్లిఖార్జున స్వామిని అర్చించుకునేందుకు వచ్చాను. దారి విడువు నాయనా- వెళ్ళిపోవాలి!'' అన్నాడు శ్రీపతి.

''ఆలయంలో స్వామి ఉన్నాడా గురుదేవా?''

''ఉన్నాడనుకున్నవారికి ఉన్నాడు నాయనా! ఎందుకా సందేహం?''

''యుక్తివాదం కాదు శ్రీపతి పండితుల వారూ? దేవుడిని మీరు ఎన్నడయినా మీ కన్నులతో చూచినారా?'' చార్వాకుడు సూటిగా ప్రశ్నించాడు. శ్రీపతి పండితుడు చిరు మందహాసం చేశాడు.

''నాయనా! శ్రీరామచంద్రుని కాలం నుంచి చార్వాక, పాషండ వాదులు ఇలాంటి ప్రశ్నలు అడుగుతూనే వున్నారు.

రఘు వంశోద్ధారకుడయిన రామచంద్రుడు తండ్రి మాటలు విని రాజ్యాన్ని వదలిపెట్టాడు.

అతని మంత్రి జాబాలి ఇహలోక సుఖాలను వదులుకోవద్దని ఎంతగానో బోధించాడు.

ఎవరి సిద్ధాంతాలు వారివి. ఎవరి నమ్మకాలు వారివి. రెండు వేరు వేరు సిద్ధాంతాల మధ్య సంఘర్షణలు అనవసరం నాయనా! ఎవరి దారి వారిది. నా దారిన నన్ను పోనివ్వు. అర్చనకు వేళ మించిపోతోంది.''

''మీరు చేసే అర్చనలు శిలలు స్వీకరిస్తాయా?''

''నాయనా! సీటిలో వున్నప్పుడు చిన్న రాతి ముక్క! అదే ఆలయంలోకి వచ్చినప్పుడు సాలి గ్రామం అవుతుంది. అంతా అనుకోవటంలోనే వుంటుంది.''

''మాకు ప్రత్యక్ష ప్రమాణం కావాలి.''

''ప్రత్యక్ష ప్రమాణం కావాలా? నీకు మనసు వున్నదా?''

''ఉన్నది కద''

''ఏది ఒకసారి నీ మనసుని నాకు చూపించు. నిరుపేదకు అన్నం పెడితే ఆకలి తీరిపోతుందని అన్నావు నీవు. అందరికీ ఆకలి అనేది వున్నది కదా! ఆకలి అనేదాన్ని ఒకసారి నాకు చూపించగలవా? అనుభూతి అనేదాన్ని చూపగలవా?''

''అవన్నీ స్వకీయమైన అనుభవంలో తెలుస్తాయి.''



ఆత్మగతమయిన అనుభవం దైవ భావన! అది వికారం లేనిది. కేవలమయిన ఆనందానుభవం. అదే దేవుడు'' అంటూ తలదావుకు ఆలయం దిక్కుగా వెళ్ళిపోయాడు.

అక్కడ చేరి అంత వరకూ అతని మాటలకు చెవులు అప్పగించిన సర్వజనులూ అతన్ని చూచి యిప్పుడు నవ్వటం ప్రారంభించారు.

చార్వాకుడు అవమానం భరించలేకపోయాడు.

''ఈ చాదస్తుడు యుక్తివాదంతో తప్పుకు పోయాడు. అతడు తర్కశాస్త్రంలో నాకన్నా గొప్పవాడు కాగలడేమో కాని, భగవంతుడున్నాడని ఎలా నిరూపించగలడు?'' అన్నాడు విసురుగా!

''చార్వాకా! నువ్వు సమస్త శాస్త్రాలను చదివిన పండితుడవు. వాస్తవాలను అన్వేషించాలన్న తపన గలవాడవు. ఒక దృక్కోణం నుంచి పరిశీలించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నావు. వాటి గురించి పరిశోధించు. ఫలితాంశాలను ప్రజలకు వివరించు. అది యదార్థమయితే ప్రజలు ఏ దారికి వస్తారు కదా!

మహా పండితుడు, మహా భక్తుడు అయిన శ్రీపతి పండితునితో ముఖాముఖి ఎందుకు తలపడ తావు? కాశ్మీరం నుంచి కన్యాకుమారి వరకు ఆయన ఎందరినో జయించి ఆంధ్రుల గౌరవాన్ని పెంచినవాడు.

ఈ విజయవాటిక అదృష్టమా అన్నట్లు కొంత కాలంగా ఇక్కడ వుంటున్నారు. వారి జోలికి వెళ్ళకు'' అంటూ జనంలోంచి ఓ తల పండిన పెద్దమనిషి మరక అంటించాడు.

చార్వాకునిలో ప్రతీకారం ఉప్పెనలా పొంగింది. పట్టుదల మరింతగా పెరిగిపోయింది. ఎలాగయినా శ్రీపతి పండితుణ్ణి సాధించాలి! ప్రజల అమాయకత్వాన్ని తొలగించాలి.

మరునాడు మళ్ళీ శ్రీపతి పండితుణ్ణే అడ్డగించాడు.

''భౌతికంగా దైవాన్ని నిరూపించండి'' అని నిలదీశాడు. శ్రీపతి పండితునికి అనివార్యమయింది. చుట్టూ అసంఖ్యాకంగా జనులున్నారు.

''నాయనా! ఒకసారి దోయిలిపట్టవోయీ!'' అన్నారు. చార్వాకుడు అంజలి పట్టాడు.

అంగవస్త్రం మూట విప్పి దానిలో అరుణ పుష్పాల్లా రగులుతున్న అగ్ని కణాలను అతని చేతుల్లో వుంచారు శ్రీపతి! చార్వాకుని చేతులు కాలాయి. కళ్ళ వెంట నీళ్ళు వచ్చాయి. వాటిని వొదిలేశాడు. చేతులు పుండ్లు పడ్డాయి.

''ఈ నిప్పులు మూటకడితే అంగవస్త్రం తగలబడిపోవాలి. అలా ఎందుకు జరగలేదు?'' అన్నాడు అమితాశ్చర్యంగా!

''అవి నిప్పులు కావు నాయనా! అగ్ని పుష్పాలు. మల్లిఖార్జున స్వామిని అర్చించేందుకు తీసుకుపోతున్నాను'' తిరిగి వాటిని అంగవస్త్రంలో మూట కట్టుకుని అశేష జనం చూస్తుండగానే ఆలయానికి వెళ్ళిపోయారు శ్రీపతి!

చార్వాకుడు ఆ తరువాత విజయవాటికలో ఎన్నడూ కన్పించలేదు.

— లల్లాదేవి